

వై.ఎస్.ఆర్ జిల్లా..

**✅ మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ హెచ్చరిక.**

**✅ రోడ్డు భద్రతా నియమాలు అనుసరించి వాహనాలు నడపండి... మీ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోండి**

**కడప అక్టోబర్ 31:** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు ప్రతి రోజూ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ క్రింద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం మత్తులో వాహనాలను నడిపే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణే లక్ష్యంగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు. మద్యం తీసుకున్న వారి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మద్యం సేవించ కుండా వాహనాలు నడిపిన యెడల ప్రమాదాల నుండి మీరు సురక్షితంగా ఉండడమే గాక, మీ తోటి వారిని సైతం రక్షించగలిగినవారవుతారని జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు సూచించారు.